నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 13 అక్టోబర్ 2023 : పేజీలు 9

## ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించిన సీఎం

**- ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా**



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన సుపరిపాలనతో ముందుకెళ్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా... 5/2 డివిజన్ కార్పొరేటర్ బండి జయమ్మ, ఇంచార్జి బండి ప్రసాద్ ఆధ్వర్యంలో అశోక్ నగర్ సచివాలయం-2 పరిధిలోని అశోక్ నగర్ వీధి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహం నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. 132 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు 5/2 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ బండి జయమ్మ, ఇంచార్జి బండి ప్రసాద్, కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న

మిగతా 2లో

## అర్హులందరికీ ఇల్లు : కలెక్టర్

**-ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం**

**-పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలికిరి మండలం సిఎల్ఆర్‌సి జగనన్న హౌసింగ్ లేఔట్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమం గృహప్రవేశ మహోత్స వాన్ని వర్చువల్ విధానంలో వీక్షించిన జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 31 లక్షల ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 7.43 లక్షల ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. కలికిరి మండలం, సిఎల్ఆర్సి లేఔట్ నందు111 ఇళ్లకు గాను 55 ఇల్లు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకొని త్వరితగతిన గృహప్రవేశాలు చేసుకోవాలన్నారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.

మిగతా 2లో

## 373 గృహాలకు సామూహిక గృహ ప్రవేశాలు

**- వేంపల్లె మండలం చింతలమడుగుపల్లె జగనన్న కాలనీలో 373 గృహాలకు సామూహిక గృహ ప్రవేశాలు**

**వేంపల్లె మేజర్ న్యూస్:** మన ఊరు బాగుండాలి, మన ప్రజలు, మన సమాజం బాగుండాలి అన్న దృక్పథంతో.. ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సందేశం ఇచ్చారు. "నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు" పథకంలో భాగంగా.. రాష్ట్ర వ్యాప్తంగా "వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో "7.43 లక్షల నూతన గృహాలకు సామూహిక గృహ ప్రవేశం" చేసే కార్యక్రమాన్ని.. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోట జగనన్న కాలనీలో గృహాలకు ప్రారంభించారు. అందులో భాగంగా.. వైఎస్ఆర్ జిల్లాలో కూడా వేంపల్లె మండల పరిధిలోని 18.37 ఎకరాల్లో ఏర్పాటైన చింతలమడుగుపల్లె జగనన్న కాలనీ లేఅవుట్‌లో అన్ని వసతులతో రూపు దిద్దుకున్న గృహాలకు.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు గృహ ప్రవేశం చేసి లబ్ధిదారులతో సంతోషాన్ని పంచుకున్నారు. సామర్లకోటలో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమం ముగిసిన అనంతరం.. ఇక్కడ చింతలమడుగుపల్లె జగనన్న లేఅవుట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు పేద ప్రజలందరికీ పండుగ రోజు అని, వారి సొంతింటి కల సాకారం అయిన శుభదినం అన్నారు. నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "పేదలందరికీ ఇళ్లు" పథకం పేదల సొంతింటి కలను సాకారం చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే మహత్తరమైన ఘట్టం

మిగతా 2లో



## శిథిలావస్థకు చేరిన పీలేరు ఆర్టీసీ బస్టాండ్

**- పట్టించుకోని అధికారులు**

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు ఆర్టీసీ బస్టాండు మరియు డిపో మేనేజర్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరాయి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ








1980లో జాతీయం చేశారు ప్రైవేట్ బస్సులన్నింటినీ నిలిపివేయడంతో ప్రైవేట్ బస్సు యజమానులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. తిరుపతి తిరుమల దేవస్థానం కు చెందిన బస్సులను కూడా నిలిపివేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ వారు బస్సులను నడిపారు ఇందులో భాగంగా పీలేరు డిపోలోను కూడా తొలుత 20 బస్సులతో డిపోను ప్రారంభించారు పనిచేస్తున్న సిబ్బంది అర్హతను బట్టి కార్పొరేషన్ వారు ఉద్యోగాలు ఇచ్చారు పీలేరు పట్టణానికి నడిబొడ్డులో జాతీయ రహదారికి ఆనుకుని 30 వేల రూపాయలతో సుమారు 30 ఎకరాలను ఆర్టీసీ వారు కొనుగోలు చేశారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు 1982లో ఈ జాగాలో భవన నిర్మాణాలతో పాటు గ్యారేజీ భవన నిర్మాణం డీజిల్ బంకు ఏర్పాటు డిపో మేనేజర్ కార్యాలయం నిర్మించారు. బస్టాండులో బస్సులు నిలవడానికి అనువుగా ప్రయాణికులు బస్సులెక్కడానికి దిగడానికి మెట్లను ఏర్పాటు చేశారు. వ్యాపార నిమిత్తం రూములు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. అయితే ప్రస్తుతం బస్టాండు పైకప్పు పెచ్చులు ఊడిపోతున్నాయి. తిరుపతి మార్గంలో వెళ్లే బస్సు ఆగు స్థలం ఎదుట దిమ్మె పూర్తిగా నెర్రలు చీరాయి వర్షాకాలంలో బస్టాండ్ మొత్తము జలమయం అవుతున్నది చిన్న చెరువు లాగా అనిపిస్తుంది. ప్రయాణికులకు రాకపోకులకు చాలా ఇబ్బంది కరంగా ఉంటుంది. గోడలు దిమ్మెలు పై స్లాప్ పెచ్చులు ఊడుతున్నాయి. డిపో మేనేజర్ కార్యాలయ భవనం పై కప్పు పెచ్చులు ఊడయి వర్షపు నీరు బయటకు పోవడానికి సరైన కాలువలను నిర్మించలేదు బస్టాండు పడమర భాగములు టెలిఫోన్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న జాగాలు

మిగతా 2లో



## ఏక వచనంతో మాట్లాడటం ఎమ్మెల్యేకు తగదు : మాజీ ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, తనకు వాడు, వీడు అంటూ ఏకవచనంతో మాట్లాడటం ఎమ్మెల్యేకు తగదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరరాజులెడ్డి పేర్కొన్నారు. గురువారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రాచమల్లుకు రాజకీయ గురువు తానేనని, రాచమల్లుకు రాజకీయ పాఠాలు నేర్పించింది. నేనే అని వరద స్పష్టం చేశారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం అసాంఘిక కార్యకలాపాలు పెంచి పోషిస్తూ విచ్చలవిడిగా డబ్బులు సంపాదించాలన్న ఎమ్మెల్యే రాచమల్లులో స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అవినీతి బురదలో కూరుకుపోయి, విచ్చలవిడిగా డబ్బు సంపాదించాలన్న ఆహంభావంతో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్లా శంకరనారాయణ, శివారెడ్డి, అశోక్, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉర్దూ ఉద్యోగుల వేతనాల సమస్య పరిష్కారానికి కృషి



**వాల్మీకిపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఉర్దూ అకాడమీ ఉద్యోగుల వేతనాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు . గురువారం వాల్మీకిపురంలో జరిగిన అన్నమయ్య జిల్లా ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమావేశంలో వేతనాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. పాతికేళ్ల నుంచి పనిచేస్తున్నా తమకు వేతనాలు పెంచడం లేదని, ఉపాధి హామీ పథకం కూలీల కంటే తక్కువగా తమ వేతనాలు ఉన్నాయని, దీంతో కుటుంబ పోషణ కోసం అప్పుల ఊబిలో కూరుకు పోతున్నట్లు తెలిపారు. వేతనాలను పెంచి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మాట్లాడుతూ ఉద్యోగుల వేతనాల పెంపుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని, ఉర్దూ అకాడమీ బోర్డు సమావేశంలో ఈ విషయమై తీర్మానాన్ని ఆమోదించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వాల్మీకిపురం, మదనపల్లె, పుంగనూరు , కలికిరి, గుర్రంకొండ ప్రాంతాల్లోని ఉర్దూ అకాడమీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**కడప మేజర్ న్యూస్:** బార్మి అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి కడప నియోజకవర్గం ఇంచార్జ్ మాధవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్. కడప నగరంలోని 44 డివిజన్ కాగితాల పెంటలో డివిజన్ ఇంచార్జ్ ఖాజాపిర్ ఆధ్వర్యంలో బార్మి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన ఈ మాసం ముస్లింలకు పవిత్రమైన మాసమని ఈ మాసంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం పుణ్యకార్యమని అలాంటి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొని అన్న ప్రసాద్ న్ని స్వీకరించారు.

## రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడతాం

**చెన్నూరు, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కల్వర్టు నిర్మించి శాశ్వత పరిష్కార చర్యలు చేపడతామని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ఎంపిటిసి రఘురామి రెడ్డి లు అన్నారు.గత నెలలో కురిసిన భారీ వర్షానికి కనపర్తి లేఔట్ దగ్గర సాగుచేసిన వరి పంట నీట మునగడంతో రైతులు వర్షపునీరు పోయేందుకు వంక వద్ద రోడ్డును తవ్వడంతో ఎస్టీ రామాపురం కాలనీకి రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 20 రోజులు అయిన కూడా రోడ్డు పూడ్చకపోవడంతో ఎస్టీ కాలనీ వాసులే కొంతమేరకు పూడ్చుకున్నారు. ఈ సమస్య పై సూర్య దినపత్రికలో గురువారం రోడ్డును తవ్వారు వదిలేశారు అనే శీర్షిక ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే ఈ విషయం పై స్పందించిన ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ స్థానిక వైసీపీ నాయకుడు ఎంపీటీసీ రఘురామి రెడ్డిలు, డిఈ మురళి తో కలిసి రోడ్డును పరిశీలించారు.అనంతరం ఎస్టీ కాలనీ వాసులు తాత్కాలిక రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేదుకు ద్విచక్రవాహనాలు పోయేందుకు వీలుగా రోడ్డును పూడిపించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు,ఎస్టీ కాలనీ వాసులకు సమస్య పునరావృతం కాకుండా కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.



వర్షపునీరు పోయేందుకు కాలువ వెడల్పు తక్కువగా ఉండడంతో వర్షపునీరు పొలాల్లో చేరుతుందన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎంపిటిసి ఆధ్వర్యంలో కల్వర్టు నిర్మాణం చేపడతామన్నారు.కల్వర్టు నిర్మాణంతో అధిక వర్షం కురిసినప్పుడు వర్షపునీరు పోయేందుకు వీలుగా ఉంటుందని కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు చేపట్టి పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## శిథిలావస్థకు చేరిన పీలేరు ఆర్టీసీ బస్టాండ్

**(మొదటి పేజీ తరువాయి)**శుభ్రత లేదు చూడటానికి చాలా హేయంగా ఉంది వారపు సంతకు ఆనుకుని ఉన్న జాగాలో కట్టిన కాలువలు మురికి నీరు చేరి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. గ్యారేజీ నుండి వచ్చే మురికి నీటి ని బయటకు వెళ్లడానికి ప్రత్యామ్నయం ఏర్పాటు చేయలేదు. బస్టాండుకు వచ్చిన ప్రయాణికులు కాల కృత్యాలు తీర్చుకోవడానికి సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే దుర్వాసన వెదజల్లుతూ ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా నీటి సమస్యతో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా, దుర్వాసన వెదజల్లుతూ ఉన్నాయి. బస్టాండ్ ఆవరణంలో వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ఏర్పాటుచేసి మరుగుదొడ్లు సంఖ్య చాలకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురై పరిస్థితి ఏర్పడుతున్నది. మగవారైతే సంత కేటాయించిన స్థలంలో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు అయితే మహిళల పరిస్థితి చాలా బాధాకరంగా దీనంగా ఉంది. రీజనల్ మేనేజర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇతర ఆర్టీసీ అధికారులు తరచూ వచ్చి పోతుంటారే కానీ పరిసరాల శుభ్రతను తనిఖీ మాత్రం చేయడం లేదు. పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ వివరణ కోరగా బస్టాండు అభివృద్ధి పనులు చేయుటకు టెండర్లను పిలిచామని ఎవరు ముందుకు గుత్తేదారులు రావడం లేదని ఈ విషయంపై పై అధికారులు కూడా తెలిపామని ఆయన తెలిపారు.

## అర్హులందరికీ ఇల్లు : కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)** జగనన్న లేఔట్ లలో రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని ప్రతి లేఔట్ లోనూ యుద్ధప్రాతిపదికన మౌలిక వసతులను కల్పించాలని విద్యుత్, నీటి సరఫరా అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి లేఔట్ లోనూ మౌలిక వసతులు ఉండేటట్లు చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. త్వరలోనే ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం పూర్తి అవుతుందన్నారు. లేఔట్ లలో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా ప్రభుత్వం పరిశీలన చేసి లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబం ధించి సకాలంలో సిమెంటు ఇసుక, వంటి మెటీరియల్ అందజేసి త్వరితగతిన లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు. దేశంలో ఎప్పుడు ఎక్కడ కని విని ఎరుగని రీతిలో మన రాష్ట్రంలో జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అర్హులందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వడంతోపాటు ప్రతి నెల ఒకటవ తేదీనే అవతాతలకు తలుపు తట్టి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ సందర్భంగా సామూహిక గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా నిర్మాణాలు పూర్తయి ఇళ్లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే , ప్రారంభించారు. అనంతరం వారు ఇళ్లను పరిశీలించి లేఅవుట్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శివయ్య, హౌసింగ్ ఏఈ, డిఈ, వర్క్ ఇన్స్పెక్టర్లు, హౌసింగ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించిన సీఎం

**(మొదటి పేజీ తరువాయి)**సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్ను ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ బండి జయమ్మ, ఇంచార్జి బండి ప్రసాద్, మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, నగర అధ్యక్షులు నరపు రెడ్డ్ సుబ్బారెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు తోట కృష్ణ, ఇతర కార్పొరేటర్ శ్రీరంజన్ రెడ్డి, నాయకులు జయచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అరీఫుల్లా, పస్తం అంజి, పసుపులేటి మనోజ్ కుమార్, నాయకురాళ్లు పత్తి రాజేశ్వరి, విజయకుమారీ,నారాయణమ్మ, కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక గృహ ప్రవేశాలు

**(మొదటి పేజీ తరువాయి)**అన్నారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 30.75 లక్షల మందికి పైగా పేదప్రజల సొంతింటి కల సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. సంక్షేమానికి మారుపేరుగా నిలిచిందన్నారు. కేవలం ఇంటి స్థలాల పంపిణీనే కాకుండా.. లబ్దిదారులకు అన్ని రకాల వసతులతో ఇళ్లను కూడా నిర్మించి ఇచ్చిన ప్రభుత్వ ప్రభుత్వ లక్ష్యం పట్ల ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం "పేదలందరికీ ఇళ్లు" పథకాన్ని పరిపూర్ణ స్థాయికి తీసుకొచ్చి అన్ని వసతులతో రూపుదిద్దుకున్న లబ్ధిదారుల గృహాలకు ఈ రోజు సామూహిక గృహ ప్రవేశాలు చేసే శుభ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా.. ఓ బృహత్తర కార్యంగా, పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఇల్లు నిర్మాణ ప్రారంభ దశలోనే... జగనన్న కాలనీలలో నాలుగు ప్రధాన మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, మంచినీటి వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కాలనీల్లో కేవలం ఒక ఇంటి వరకే పరిమితం కాకుండా.. సామాజిక అవసరాలకు కూడా కొన్ని ఎకరాల స్థలాన్ని వదిలేసి ప్లాట్లను పచ్చటి మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వేంపల్లె మండల పరిధిలోని చింతలమడుగుపల్లెలో 18.37 ఎకరాల్లో ఏర్పాటైన 500 ప్లాట్లలో 373 గృహాలు పూర్తయ్యాయన్నారు.

## జగనన్న పాలనలో మహిళా సంఘాలకు ప్రత్యేక రుణాలు

**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహకారంతో మండలంలోని నిరుపేదల అభివృద్ధి కోసం ఓ ప్రణాళిక రూపొందించ నున్నట్లు ఐకెపి ఏపీఎం గంగాధర్ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివో సభ్యులు, సంఘమిత్రలు, మహిళా సంఘాలతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలం లోని మహిళా సంఘాలకు ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే సహకారంతో రుణాలు ఇవ్వడం వాటిని సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాలలోని నిరుపేదలను అభివృద్ధి వైపు నడిపించడానికి మహిళా సంఘాలు, సంఘమిత్రలు సహకరించాలని సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాలు సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. జిల్లా శ్రీనిధి ఏజీఎం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా రుణాలు పొందిన మహిళా సంఘాలు సకాలంలో చెల్లించి కొత్తవారికి అవకాశం కల్పించి ఆర్థికాభివృద్ధి కి కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఏపిఎం అమరావతి, సీసీలు బద్రి, భవాని శంకర్, ఆదిలక్ష్మి, అంషీరా బేగం, మండలంలోని వివో సభ్యులు, సంఘమిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష'తో అందరికీ వైద్యం

**వాల్మీకిపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష'సురక్ష కార్యక్రమం ద్వారా అందరికీ వైద్యాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే సోదరుడు ,మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి అన్నారు. వాల్మీకిపురం పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమ నిర్వహణలో రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉప సర్పంచ్ కేశవరెడ్డి, ఆర్ బికే చైర్మన్ నీళ్ల భాస్కర, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్ , ఎంపీడీవో షబీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం పేదలకు వరం లాంటిదని, ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రతి జబ్బుకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యం అందక అనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంజీవినిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార శిబిరం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చింతల వివేకానంద రెడ్డి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచ్ గంగులమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, నాయకులు మదనమోహన్ రెడ్డి , రఘు, రాజేష్ ,వైద్యాధికారులు , సచివాలయ, వైద్య, పంచాయతీ, అంగన్వాడి సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు .

సూర్య
www.suryaa.com



## 14 మద్యం బాటిల్లు పట్టివేత

**రామాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బీసీ కాలనీ వద్ద అక్రమంగా తీసుకు వెళుతున్న 14 మద్యం బాటిల్లను,ఒక మహిళ పుష్పగిరి రమాదేవిని గురువారం అరెస్ట్ చేసి బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి పంచాయతీ. గంగనేర్ కోటర్స్ చెందిన పుష్పగిరి రమాదేవి రామాపురం మండల కేంద్రం నుంచి రాచపల్లికి 14 మద్యం బాటిల్స్ ను తీసుకు వెళ్తుండగా బీసీ కాలనీ పరిధిలోని గంగనీరు క్రాస్ వద్దకు రాగానే ముందస్తు సమాచారంతో తమ సిబ్బంది వెళ్లి దాడి చేసి అమే వద్ద ఉన్న 14 మద్యం బాటి ల్స్ ను స్వాధీనం పరుచుకొని ఆమెను అరెస్ట్ చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరూ ఉపయోగించుకోవాలి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సోముల వారి పల్లె మెదటి సచివాలయం పరిధి లోని సోముల వారి పల్లె వి.వి నగర్ సుబ్బారావుకొట్టాల కు చెందిన ప్రజలకు ఈశ్వర్ రెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలవద్ద మండల అభివృద్ధి అధికారి కుల్లాయమ్మ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం లో పాల్గొన్న యం.పీ.పీ.సానబోయున శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఈ కార్య క్రమాన్ని ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని, ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్యం అని ,ప్రతి ఇంటికి ఆరోగ్యశ్రీ వైద్యం కల్పించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయం ,అని పేర్కొన్నారు.ప్రపంచ ద్రష్టి దినోత్సవం సందర్బంగా డా.హనీఫ్ బాబ మాట్లాడుతూ సూర్య చంద్రులు లేక పోతే స్రుష్టి లో వెలుగు లేదు .కళ్లు లేక పోతే సకల జీవులకు వెలుగు లేదు, మనం అందరం కలసి ద్రుష్టి లోపాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిద్దాం అని పేర్కొన్నారు. 127 మందికి ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమర్ బాల ఓబులేసు కంటి పరీక్షల ను చేసి జాగ్రత్త లను తెలిపారు. కార్య క్రమం లో యం.పీ.టీ.సీ. బాల గురమ్మ ,లక్ష్మిదేవి ఉప సర్పంచ్ క్రిష్ణారెడ్డి ఏ.ఓ బాలయ్య పంచాయతీ కార్యదర్శి యం. హరినాధ,వీ ఆర్ ఓ అమర్ నాథ్ రెడ్డి హెచ్ ఈ శోభరాణి సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ,అంగన్ వాడీ కార్యకర్త లు హెబ్సిబా ఇందిరాజ్యోతి అంజనమ్మ,ఆశా కార్యకర్త లు వరలక్ష్మి బాగ్యమ్మ జ్యోతి వాలంటీర్లు ప్రజలు పాల్గొన్న పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ ఇంజనీర్‌కి సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు సెక్షన్ లోని అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బ్రహ్మానం దరెడ్డిని బదిలీపై కడప రిమ్స్ కు వెళ్లారు.బద్వేల్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న దానమును కలసపాడు సెక్షన్ కు బదిలీచేసారు. బదిలీపై వెళ్తున్న బ్రహ్మానంద రెడ్డికి సబ్ స్టేషన్ సిబ్బంది శివ గురుస్వామి మహేష్ రామారావు లు బ్రహ్మానంద రెడ్డికి శాలువాగప్పి పూలమాల లతో ఘనంగా సన్మానం చేశారుఈ సందర్బంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ బదిలీ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదు అన్నారు కలసపాడు మండలంలో మా విధి నిర్వహణ కు సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు ధన్యవాదములు తెలిపారు.

## కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**పీలేరు మేజర్ న్యూస్:**అన్నమయ్యజిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌కు గురువారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన పీలేరు తహసీల్దార్ ధనుంజేయులు. కలెక్టర్ గిరీషా పీఎస్ తన పుట్టినరోజు సందర్భంగా సతీసమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని, తిరుగు ప్రయాణంలో ఆయన పీలేరు ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో అల్పాహారం తీసుకొన్నారు. ఈసమాచారం అందుకున్న పీలేరు తహసీల్దార్ తమ సిబ్బందితో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకొని కలెక్టర్ గిరీషా జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటి విజయ రెడ్డి, ఆర్ ఐ చాణిక్య ,వీఆర్వోలు ఎర్రయ్య, కవిత, శిల్పా, వెంకటరమణతదితరులు పాల్గొన్నారు.

## సీయస్ పల్లె లో విఆర్‌ఏ మృతి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామ రెవెన్యూ సహాయకులు (కట్టుబడి) నారుబోయిన పుల్లయ్య మృతి చెందారు.మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో విలేజ్ అసిస్టెంట్ (వీఆర్‌ఏ)గా పనిచేస్తున్న నారు బోయిన కట్టుబడి పుల్లయ్య గురువారం మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. పుల్లయ్యకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారులకు, కుమార్తెకు అందరికీ వివాహలై వారికి కూడా పిల్లలు ఉన్నారు. మండలంలో సీనియర్ రెవెన్యూ విలేజ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. తహశీల్దార్ రామకుమారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్,మండలం లోని విఆర్‌ఓలు,విఆర్‌ఏ లు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ప్రభుత్వం తరుపున15 వేల రూపాయలు అంత్యక్రియలు తహశీల్దార్ రామకుమారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గ్రామంలో లోని నాయకులు,ప్రజలు, మండలం లోని నాయకులు మృతదేహానికి నివాళులు అర్పించారు.

# కరెంటు బిల్లులతో ప్రజలకు షాక్

**ములకలచెరువు మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో గురు వారం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎంబీటి రోడ్డు మీదుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూ సిపిఐ మండల కార్యదర్శి కే అంజనప్ప, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తోపు కృష్ణప్ప ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలు ప్రజల కళ్ళుగప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం రానున్న మరో స్మార్ట్ మీటర్స్ ముప్పు సామాన్య ప్రజలనుదోచుకొని కార్పొరేట్లల జోబులు నింపుతున్న సర్కార్ సామాన్యులు నడ్డి విరుస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థలకు మేలు చేస్తున్న జగన్ సర్కార్‌మాట తప్పిన విద్యుత్ ద్వారాలను ప్రతిఘటించాలని పెరిగిన విద్యుత్ చార్జీలుజనాలకుషాక్ కొడుతున్నాయని గగోలు పెడుతున్నారని అన్నారు.ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రచార ఆందోళనలు కలెక్టర్ కార్యాలయాల వద్ద జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ విద్యుత్తు ఉద్యమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగు బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో వేమనారాయణ, భాస్కర, శంకరప్ప,శివప్ప,చౌడప్ప, నరసిం హులు,ఆనంద్,సూరి పాల్గొన్నారు.



# సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

## -ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**కలికిరి మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. బుధవారం కలికిరి మండలం మదనపల్లి రోడ్డు సిఎల్‌ఆర్సి కార్యాలయం వెనుక ఉన్న జగనన్న కాలనీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశ హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో జగనన్న కాలనీల రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ సొంత ఇంటి కల కోసం పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలు ఇబ్బంది పడుతున్నటువంటి తరుణంలో మన ప్రియతమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సొంతింటి కల నెరవేర్చడం కోసం జగనన్న కాలనీ ఏర్పాటు చేసి దాదాపు 7 లక్షల ఇళ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రారంభోత్సవం చేయడం గర్వకారణం అని కొనియాడారు. దాదాపు ఒక్కొక్క గృహం యొక్క విలువ రెండున్నర లక్షల నుంచి 10 లక్షల వరకు కూడా చేస్తుందని ఈ సందర్భంగా జగనన్న గృహాలు లబ్ధి పొందినటువంటి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ జగనన్న కాలనీలో సౌకర్యాలు సంపూర్ణంగా మెరుగుపరిచి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ తదితర ముఖ్యమైన సౌకర్యాలను కల్పించడంలో జగనన్న ప్రభుత్వం ముందుందని దాన్ని మీరు గుర్తించాలని కోరారు. అనంతరం కాలనీ గృహాలను ప్రారంభించి నీటి కులాయిలు, విద్యుత్ వీధి దీపాలు వెలిగించి, శిలాఫలకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కారపాకల భాస్కర్ నాయుడు, మాజీ మార్కె పెడ్ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, హౌసింగ్ పిడి సాంబశివ, మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్, ఎంపీడీవో గంగయ్య యాదవ్, తాసిల్దార్ భాగ్యలత, ఈ ఈ , జడ్పిటిసి పద్మజా లోకవర్ధన్, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి నాయకులు మధు రెడ్డి, హనీఫ్, ఖాదర్బాషా, నరేష్, సమీర్ , తదితరులు పాల్గొన్నారు.

## వాహనంతో సహా ఎర్రచందన దుంగలు స్వాధీనం

**పీలేరు మేజర్ న్యూస్:**రొంపిచర్ల పులిచర్ల కొత్తపేట మార్గమధ్యంలో అందిన సమాచార మేరకు దారి కాచి ఉండగా 11వ తేదీ రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం రొంపిచర్ల వైపు నుంచి పులిచెర్లకు అతివేగంగా వస్తుండగా గమనించి ఆపటానికి గమనించిగా ఆపకుండా వెళ్ళిందని పీలేరు క్షేత్రధికారి వెంకటరమణ గురువారం తెలిపారు మంగళంపేట వైపు వెళ్లడంతో ఆ వాహనాన్ని వెంబడించామని అయితే డ్రైవర్ మంగళంపేట చౌడేశ్వరి దేవాలయం వద్ద వాహనాన్ని వదిలి అతనితో పాటు మరొకరు చీకటిలో పారిపోయారని ఆయన తెలిపారు. వాహనం స్వాధీనం చేసుకున్న తర్వాత తనిఖీ చేయగా అందులో 160 కిలోల బరువు గల ఐదు ఎర్రచందన దుంగలు ఉన్నాయని వాహనంతో సహా వీటి విలువ సుమారు పది లక్షలు ఉంటుందని ఈ దాడులలో ప్రతాప్ వెంకటేష్ చరణ్ పాల్గొన్నారు తెలిపారు ఈ దాడి డిఎఫ్ఓ శివకుమార్ ఆదేశాల మేరకు చేశామని ఆయన తెలిపారు.



## మడితాటి'కి ప్రధాని నుండి ప్రశంసాపత్రం



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మడితాటి నరసింహారెడ్డికి గురువారం ఉదయం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుండి ప్రశంసా పత్రం అందింది. విద్యార్థులలో ఒత్తిడి లేని వాతావరణాన్ని కల్పించడానికి నిర్వహిం చిన 'పరీక్ష పే చర్చ' కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులు మడితా టి నరసింహారెడ్డి విలువైన సూచనలు చేశారని అందుకు ధన్య వాదాలు తెలియజేస్తున్నామని ప్రశంసా పత్రంలో ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కలలు కనేలా, ఆ కలలను సాకారం చేసేందుకు అతని సామర్థ్యాలను సక్రమంగా ఉపయోగించేలా ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో తాను పంచుకున్న ఆలోచనలు, అభిప్రాయాలు చాలా విలువైనవని పేర్కొంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నుండి ప్రశంసాపత్రం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రశంసా పత్రాన్ని తన జీవితంలో అత్యంత విలువైనదిగా భావిస్తానన్నారు.



## మండలాభివృద్ధి కోసం సమిష్టి కృషి చేద్దాం

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండల అభివృద్ధి కోసం సమిష్టిగా అందరూ కలసి పనిచేయాలని మాజీ ఎంపీపీ సుధా ,రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రాజుపాలెం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఎంపీడీవో మహబూబ్బి వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నవని అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ మాట్లాడుతూ, బడుగు, బలహీనవర్గాల వారికి ఆరోగ్యపరంగా ప్రతి గ్రామ సచివాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అన్నారు. జె ఎస్ సి కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యం తో పాటు సంకల్పంతో 45 సంవత్సరాలు పైబడిన వారికి ఆసరా , చేయూత పథకం ద్వారా ప్రతి ఇంటికి వారి ఖాతాల్లో 18 వేల రూపాయలు, జమ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకున్నారని అన్నారు. వృద్ధులకు కంటి చూపు కోసం అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోధనబోయిన నిర్మల నారాయణ, స్పెషల్ ఆఫీసర్, ఏం. మురళీధర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ,శ్రీధర్, అంగన్వాడి సూపర్వైజర్ రత్నకుమారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల షటిల్ టోర్నీ విజయవంతం చేయండి



**పులివెందుల మేజర్ న్యూస్:**రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సెటిల్ టోర్నమెంటును విజయవంతం చేయాలని టోర్నీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి టోర్నీ చైర్మన్ భూమిరెడ్డి శ్రీనాథరెడ్డి తోపాటు పులివెందుల జర్నలిస్టులు కోరారు.. 25 జిల్లాల నుంచి ఈ నెల 14వ మరియు 15 వ తేదీలలో పులివెందుల లోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో జరగనున్న ఈ టోర్నమెంట్లో జర్నలిస్టులు పాల్గొంటున్నారని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్ అవినాష్ రెడ్డి తో పాటు పలువురు రాజకీయ పార్టీ నాయకులు హాజరవుతారు అని వారు ఒక ప్రకటన లో తెలిపారు. నిత్యం మానసిక ఒత్తిడితో గురయ్యే జర్నలిస్టులకు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం నింపడానికి దేశపు ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఈ పోటీలలో భాగంగా జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరూ హాజరై ఈ టోర్నమెంట్ విజయానికి కృషి చేయాలని వారు కోరారు జిల్లాలో ఉన్నటువంటి క్రీడా జర్నలిస్టులు అందరూ ఈ సమావేశానికి రావాలని వారు అభ్యర్థించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి పేదవాడికి వైద్యం

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని కోమన్నతలగ్రామంలోని హైస్కూల్ ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం5:00 వరకు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కోమన్నతల గ్రామంలో డాక్టర్లు, ఆశా వర్కర్లు కలిసి 15 రోజులు ముందు ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు, లాంటివి ఎన్నో రకాల పరీక్షలు నిర్వహించామన్నారు. వారి దగ్గర ట్రీట్మెంట్ కానివి వారికి టోకన్స్ ఇచ్చామన్నారు. గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో టోకన్స్ ఇచ్చిన వారికి స్పెషల్ డాక్టర్ల చే పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ డాక్టర్లచే కానివి వేరే హాస్పటల్ కు రెఫర్ చేసి వారిని చికిత్స కోసం హాస్పిటల్కు పంపించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో టోకెన్సు మొత్తం 621 కాగా ఇందులో ఆడవారు 292 టోన్స్ మగవారు 329టోకన్స్ ఇచ్చారు. ఇందులో స్కూల్ విద్యార్థులు 31 మంది, అంగన్వాడి కార్యకర్తలు 4మంది, ప్రెగ్నెన్సీ 10 మంది, కంటి వెలుగు పరీక్షలు 179 మందికి జరిగాయి.స్పెషల్ డాక్టర్లుచే వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంపీపీ అలవలపాడు రమాదేవి, జెడ్పిటిసి పుష్ప,సీఐ బాల మద్దిలేటి, ఎంపీడీవో ఉప సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీటీసీ రవి, సురేంద్రనాథ్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి, ఆర్ఐ సురేంద్రనాథ్,వీఆర్వో మార్కు, లింగాల మండల అధికారులు, మండల నాయకులు, డాక్టర్ కళ్యాణ్ దినకర్, స్పెషల్ డాక్టర్లు,స్పెషల్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శు రవి,ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు,డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, పోలీస్ రాధా,సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ఆర్ బి కే సిబ్బంది, వాలంటరీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

- సతీష్ రెడ్డి అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ..
- రామగోపాల్ రెడ్డి చేసిన ఆరోపణలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- పులివెందుల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ హేమాద్రీ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**మాజీ ఎమ్మెల్సీ, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు తగదని పులివెందుల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ హేమాద్రీ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎస్సార్ కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి అనుచరులు, అభిమానులు, సన్నిహితులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ మండపం నుంచి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం హేమాద్రీ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, సతీష్ రెడ్డిపై చేసిన ఆరోపణలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంకొకసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 1995 నుంచి తన రాజకీయ జీవితంలో ఎన్నో పోరాటాలు చేసి అటూ పార్టీకి, ఇటూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసిన వ్యక్తి సతీష్ రెడ్డి అని అన్నారు. ఆయన పార్టీకి రాజీనామా చేసిన తర్వాత ఏ రోజు కూడా చంద్రబాబు, లోకేష్ వద్దకు వెళ్లి టిడిపిలోకి తిరిగి వస్తామని చెప్పలేదన్నారు. సతీష్ రెడ్డి టిడిపిలోకి వస్తానంటే చంద్రబాబు వద్దన్నారని రామగోపాల్ రెడ్డి చెప్పడం విడ్డూరమన్నారు. ఇలాంటి పనికి మాలిన మాటలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.

## ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు ని అన్యాయంగా అరెస్ట్ చేసి రాజమండ్రి కేంద్రకారాగారంలో నిర్బంధించారు. 1970 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు చేసినందుకు మర్రి చెన్నారెడ్డి ని కూడా అన్యాయంగా ఇదే రాజమండ్రి కేంద్రకారాగారంలో బంధించారు. అయితే వీరివురు జైలు నుండి బయటికి వచ్చాక ముఖ్యమంత్రులు అయ్యారు. ప్రస్తుతం ప్రజల పక్షాన పోరాడుతున్న మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని ఎటువంటి ఆధారాలు లేకపోయినా అన్యాయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించి అరెస్ట్ చేయించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా, అదే రాజమండ్రి కేంద్రకారాగారంలో నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా 33 వ రోజు మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు నందమూరి యువసేవాసమితి కార్యదర్శి గంగుల చైతన్యకృష్ణారెడ్డి, కార్యవర్గసభ్యులు డి.హుస్సేన్ బాష, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో సినీ సందడి

### -ఎస్సై పాత్రలో చైర్మన్ వరప్రసాద్

**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందులలో యాత్ర 2 షూటింగ్ లో భాగంగా సినీ సందడి నెలకొనగా ఎస్సై పాత్రలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నటించి ప్రేక్షకులకు కనువిందు చేశారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి బయోపిక్ గా మహి వి రాఘవ్ దర్శకత్వంలో 2019లో యాత్ర సినిమా విజయవంతం కాగా వైయస్సార్ మరణం నుండి జగన్ ముఖ్యమంత్రి అయ్యేవరకు జరిగినటువంటి సంఘటనలను ఆధారంగా తెలుసుకొని యాత్ర 2 రూపుదిద్దుకుంటుండగా వాటికి సంబంధించినటువంటి సన్నివేశాలను గురువారం పులివెందుల పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ స్టేషన్ సన్నివేశాలను చిత్రీకరించగా ఎస్సై పాత్రలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ప్రేక్షకులు కనువిందు చేయగా షూటింగ్ అనంతరం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ దళాధిపతులతో వరప్రసాద్ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమాల్లో సినీ యూనిట్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# మద్యం అవినీతిపై సిబిఐ దర్యాప్తుకు సీఎం సిద్ధమా!

### -బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం అవినీతి కుంభకోణంపై సిబిఐ దర్యాప్తుకు దమ్ముంటే సీఎం జగన్మోహన్ రెడ్డి సహకరించాలని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైకాపా సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అంబటి రాంబాబులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి పై మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు సవాల్ విసిరారు. గురువారం సాయంత్రం రాజంపేట బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మద్య నిషేధం హామీని విస్మరించడమే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత తన సొంత కంపెనీలలో నకిలీమద్యం ను తయారుచేసి 20 రూపాయల కూడా విలువ చేయని మద్యం బాటిల్లను రెండు వందల రూపాయలకు విక్రయిస్తూ లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ అవినీతిని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్వయంగా మద్యం షాపులను తనిఖీ చేసి అక్కడ జరిగిన అవినీతిని మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తే ఆమెపై వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణ చేయడం తగదన్నారు. దమ్ముంటే మద్యం అమ్మకాల పైన సిబిఐతో దర్యాప్తు చేయించేందుకు ముఖ్యమంత్రి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాకాకుండా వ్యక్తిగత విమర్శలతో బిజెపి నాయకులను దూషిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 2019 నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో మద్యం దుకాణాల్లో జరిగిన అమ్మకాలు ఎంత మేర నగదు ఎంత మేరా డిజిటల్ విధానంలో అమ్మకాలు జరిగాయి ప్రకటించాలని డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణం ఎత్తిచూపితే సమాధానం ఇవ్వకుండా నిజాన్ని అనగదొక్కి నిందలు వేస్తే మద్యంపై మహిళలతో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఎంతో సమర్థవంతమైన పార్టీ అని అందులో నిజాయితీ పరులైన వారిని నేతలగా పార్టీ నియమిస్తుందని గుర్తు చేశారు. వైకాపా పార్టీలో ఉండే నాయకుల్లో అత్యధిక శాతం మంది అవినీతిపరులు, భూకబ్జాదారులు, ఉన్నారని రాష్ట్ర ప్రజలే విమర్శిస్తున్నారని తెలిపారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ నందలూరు మండల ఇన్చార్జ్ ఆదినారాయణ, రాజంపేట మండల అధ్యక్షులు ప్రభావతి, సునీత నారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ఉచితంగా వైద్యం లభించాలన్నదే జగనన్న ప్రభుత్వం లక్ష్యం

– ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కేంద్రాన్ని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 సంవత్సరంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు రాజశేఖర్ రెడ్డి హయాంలో పోరుమామిళ్ల పట్టణంలో 30 పడకల ఆసుపత్రి కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముప్పై పడకల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేస్తూ 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని దాదాపు మూడు కోట్ల రూపాయల నిధులతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు బి కోడూర్ కాశినాయన కలసపాడు పోరుమామిళ్ల మండలాల ప్రజలందరికీ పెద్ద ఎత్తున ఆరోగ్య వసతులు దోహద పడతాయన్నారు బద్వేల్ నియోజకవర్గం లో 96 సచివాలయాలలో 80 విలేజ్ క్లినిక్ లు అలాగే మూడు అర్బన్ క్లినిక్ లు ఏర్పాటు చేయడం వలన పెద్ద ఎత్తున వైద్య సేవలు అందివ్వడం జరుగుతుందన్నారు ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నియోజకవర్గంలో 30 వేల మంది పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తూ వారికి ఏమైనా దీర్ఘ కాలిక జబ్బులు ఉంటే వారికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం అనేక ఏర్పాట్లు చేస్తుందన్నారు స్టేట్ స్కూల్ ఎన్విరాన్మెంటల్ చైర్మన్ గుబ్బ చంద్రశేఖర్ రాష్ట్రపిఆర్అండ్ ఆర్ డి సలహాదారులు నాగార్జున్ రెడ్డి రాష్ట్ర సాంస్కృతిక కళామండలి ఈశ్వరమ్మ స్టేట్ ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సిఎం భాష చెన్ను రాజశేఖర్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీ లు మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా సర్పంచులు మండల సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి డి సి హెచ్ ఎస్ హిమాదేవి ఏపీఎం ఎస్ఐడిసి ఏ ఈ ,డి ఈ నరసింహారెడ్డి పోరుమామిళ్ల మరియు టేకురుపేట వైద్యులు వైద్య సిబ్బంది మరియు ఈ కార్యక్రమానికి ఎస్సై మల్లికార్జున్రెడ్డి మరియు వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు

## జగనన్న ఆరోగ్య సురక్షకు అనూహ్య స్పందన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం కొత్తపల్లి–1 గ్రామపంచాయతీ ఎంపియుపి పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి సీడీపీఓ సుజాత,ఎంపీటీసీ దేవేంద్ర,ఎంపీడీవో భాను ప్రసాద్, సచివాలయం స్పెషల్ ఆఫీసర్ చంద్ర కాంతమ్మ,పీస్ షర్ఫుద్దిన్,వైసీపీ కన్వీనర్లు మహేష్, నాగరాజులు హాజరయ్యారు.ఈ శిబిరంలో డాక్టర్ ఫుర్ఖాన్‌ఖాన్,డాక్టర్ ఝాన్సీ లక్ష్మి,డాక్టర్ రామాంజుల నాయక్,వెంకటేశ్వర రెడ్డి అనారోగ్యంతో శిబిరానికి వచ్చిన వారికి వైద్య సేవలు అందించి ,మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పల్లెల్లోని ప్రతి వ్యక్తికి వైద్యం అందించే విధంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం,ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులను ప్రజల చెంతకే పంపించి సామాన్యులకు వైద్యం అందిస్తోందనీ పేర్కొన్నారు. వేలాది రూపాయలు ఖర్చు పెడితే గానీ చేసుకోలేని వైద్య పరీక్షలను పూర్తి ఉచితంగా అందిస్తోందని అన్నారు.జబ్బు నిర్ధారణ జరిగితే దానికి పూర్తిస్థాయి ట్రీట్మెంట్ చేసేంత వరకు అండగా నిలుస్తుందన్నారు.ఈ శిబిరంలో పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఐసీడిఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్,గర్భవతులకు శ్రీమంతం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలం టరీలు,ఏఎన్ఎంలు,ఎం ఎల్. హెచ్.పిలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల చట్టంపై అవగాహన సదస్సుకార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల చట్టంను సి.యం.పి.ఓల ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు పరచనున్నట్టు అన్నమయ్య జిల్లా రాజంపేట ఆర్డీవో రామకృష్ణా రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. బాల్య వివాహాల చట్టం–2006 జీవో 31,39ను అమలు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట డివిజన్‌లోని తొమ్మిది మండలాల తహసీల్దార్‌లు అధికారులతోఅవగాహనసదస్సునిర్వహించామని తెలిపారు. సి.యం.పి. ఓలుగా మండల స్థాయి లో విఆర్వో లు,పంచాయతీ కార్య దర్శులు,మహిళా సంరక్షకులు మండల స్థాయి అధికారులు ఉంటారని వారు డివిజన్ స్థాయిలో సమన్వయంతోపనిచేసేవిధంగావిధులు,బాధ్యత లపై అవగాహన కల్పించామని తెలిపారు.ఈ కార్య క్రమంలో వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## 15న శరన్నవరాత్రి మహోత్సవాలుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కోడూరు పట్టణంలో అక్టోబర్ 15వ తేదీ నుండి జరగబోయే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం లో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, పార్థసారథి,మేడా వెంకటసుబ్బయ్య, లక్ష్మీనా రాయణ,నరసయ్య, శరత్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

– ప్రభుత్వ విప్ కొరముట్ల




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :**
రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలంలో ప్రతి పేదవాడిఆరోగ్యానికి భరోసాగా నిలుస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగాచేపడుతున్న, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ,ప్రతిఊరుందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీని వాసులు కోరారు. గురువారం గోవిందం పల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటికి సర్వే చేసి వారి ఆరోగ్యాన్ని ప్రాథమికంగా గుర్తించి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య నిపుణలతో పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేయడంతో పాటు దీర్ఘకా లిక వ్యాధులతో బాధ పడుతున్న వారికి ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప జేసారని, మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా ఈ ఆరోగ్యశ్రీ సురక్ష పథకాన్ని చేపడుతు న్నామన్నారు.జగనన్న మదిలో నుంచి ప్రతి ఒక్కరి విద్య,వైద్యము మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా వివిధ కార్యక్ర మాలను రూపకల్పన చేస్తూ ప్రజల యోగక్షేమా లను ఒక కుటుంబ పెద్ద కంటే ఇంకా ఎక్కువగా ఆలోచిస్తు న్నారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాలలో కోటి 62 లక్షల కుటుంబాల కులబ్ధించేచేకూర తుందన్నారు. నిరంతరం ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశంతో ఆలోచనలను కార్యరూ పదార్చుడంలో ముఖ్యమంత్రికీలకపాత్రపోషిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీటీసీ రమేష్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, చంద్ర రాజు,వైద్య అధికారులు దేవేంద్ర రెడ్డి,ఓబులేశు ,తదితరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు గొప్ప వరమని ఎంపీడీవో శంకరయ్య అన్నారు. గురువారం బి. కొత్తకోట మండలంలోని బీరంగి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి ప్రజలుఅధికసంఖ్యలో హాజరై వివిధ వైద్య పరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులుఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర, తహసీల్దార్ రఫిక్ అహ్మద్, ఈవోఆర్డీ అశ్వని, వైద్యులు శంకర్, యస్దాని, స్టీఫెన్, విమలాకృప, కృష్ణ గీత, అస్మా, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్ వల్లి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకటరమణ, గుడిపల్లి సర్పంచ్ గిరిజ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ యల్లప్ప,సెక్రటరీ మానస, ఉప సర్పంచులు శంకర్, వెంకటప్ప, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష...



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కాల్వపల్లి సచివాలయం వద్ద గురువారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఎంపీపీ సాయిలీల ఉమా మహేష్, వైస్ ఎంపీపీ మల్లికార్జున,స్థానిక సర్పంచ్ మాభాష ,ప్రత్యేక అధికారి, నిపుణులు డాక్టర్ల బృందం, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఏయే వ్యాధులతో బాధపడుతున్నారో తెలుసుకొని వారికి మెరుగైన – వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వలంటీర్లు, సచివాలయ వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం తయారీపై సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోవైద్య సిబ్బంది, సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కవయిత్రి మొల్లమాంబకు స్థానం కల్పించండి

మొల్ల సాహితీ పీఠం విజ్ఞప్తి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :**
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తెలుగు రామాయణ ప్రథమ మహాకవయిత్రి మొల్లమాంబకు ప్రత్యేక స్థానం ఇవ్వాలని, మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమం తరావు ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ దేపూరి భారతిని కోరారు.మొల్ల రామాయణంపై జాతీయ సదస్సు నిర్వహించి, ఆమె పేరుతో మొల్ల రామాయణ ప్రచారపు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని, అంతేకాక ఇక్కడి గ్రంథాలయానికి ఆమె పేరు పెట్టాలని, అలాగే ఆమె సాహిత్య జీవన రేఖలపై విద్యార్థులచే పరిశోధనలు చేయించాలని, కోరుతూ ఉపకులపతికి వినతి పత్రం సోమవారం సమర్పించినట్లు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. ఇందుకు ఉపకులపతి సానుకూలంగా స్పందించడమే కాక ఒక మహిళా కవయిత్రికి మొల్ల సాహితీ పీఠం చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పేట రాంప్రసాద్ రెడ్డి, యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష




**చెన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతీ ఒక్క పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు చెన్నూరు టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ కళ్యాణ్ అన్నారు.గురువారం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపిటిసి ముదిరెడ్డి గీతా ఆధ్వర్యంలో చెన్నూరు సచివాలయం-2లో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసమే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ సురక్ష పథకంలో ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్లను బాధితులకు అందజేశారు. అనంతరం వారు జిల్లా వైద్యాధికారి నాగరాజుతో కలిసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో ప్రతి ఒక్కరికి వైద్యులతో 7 రకాలైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేస్తున్నారన్నారు.అనంతరం మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను వారు సందర్శించి అక్కడ ఉన్న గర్భిణు స్త్రీలకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు.ఆరోగ్య సురక్షలో భాగంగా సురక్ష క్యాంపుకు విచ్చేసిన దాదాపు 500 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహి ంచడమే కాక పలువురు వృద్ధులకు వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను గుర్తించి వారిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి సిపారస్సు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసిలు రఘు రాంరెడ్డి,సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరాం మూర్తీ, చిన్నపరిశ్రమల డైరెక్టర్ సుబ్బారెడ్డి, సర్పంచ్లు తుంగా చంద్రశేఖర్ యాదవ్, సుదర్శన్ రెడ్డి,వైసీపీ నాయకులు శ్రీనివాసరాజు,టి.ఎన్ చంద్రా రెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,అబ్దుల్ రబ్,హస్రత్,వారిష్,పిచ్చయ్య,మండల ప్రత్యేక అధికారి వెంకట సుబ్బయ్య,ఎంపిడిఓ సుబ్ర హ్మణ్యం శర్మ,తహసీల్దార్ అలీఖాన్,డిఈ మురళి, ఈఓపిఆర్డీ సురేష్ బాబు,వైద్యాధికారి చెన్నారెడ్డి, ఏపియం గంగాధర్,పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, పలువురు వైద్య నిపుణులు,ఐసీడీఎస్ అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# దూదేకుల సింహ గర్జనను విజయవంతం చేయండి




**కడప మేజర్‌న్యూస్ :** దూదేకుల హక్కుల కోసం, చట్ట సభల్లో దూదేకుల సంఘీయులు ప్రవేశం కోసం తలపెట్టిన దూదేకుల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడప వాసి రాయల్ బాబు,, గగ్గుటూరు రాజా తెలిపారు. ఈ మేరకు స్థానిక వైయస్సార్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 29న గుంటూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజ్ లో దూదేకులసింహగర్జనబహిరంగసభను ఏర్పాటు చేయడం జరిగిందని కావున దీనికిసంబంధించినకరపత్రికలు,వాల్‌పేపర్లువిడుదల చేయడం జరిగిందన్నారు.ఈదూదేకులసింహగర్జనకురాష్ట్రనలుమూలలనుండిదూదేకుల సంఘీయులందరూ అశేషంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఖరీఫ్ సీజన్లో తగ్గిన పంటల సాగు

**- ఎంఏఓ అమర్నాథ రెడ్డి, హెచ్ఓరామకృష్ణ**


సమావేశంలో పాల్గొన్న అధికారులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని 21 రెవెన్యూ గ్రామాలయందు ఖరీఫ్ సీజన్ లో పంటల విస్తీర్ణం చాలా తగ్గింది .2023 -24 ఖరీఫ్ లో కేసీ కెనాల్ కు నీరు రాకపోవడంతో కేసీ కెనాల్ పరిధిలోని రైతులందరూ ఎండాకాలంలో పంటలు వేసుకోవడానికి సిద్ధమయ్యారు. అందువలన ఖరీఫ్ సీజన్లో ఈ సంవత్సరం కేవలం 2569 హెక్టార్లలో అంటే 6422 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మైదుకూరు ఆర్టికల్చర్ అధికారి రామకృష్ణ లు తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు పంటకోత ప్రయోగమునకు ఉల్లి, పసుపు పంటలు సెలెక్ట్ చేయబడినదని హెచ్ ఓ రామకృష్ణ తెలిపారు. ఉల్లికి మదిరేపల్లె రెవెన్యూ గ్రామం నందు, పసుపు పంటకు ఇనమడక,కానగూడూరు గ్రామాల యందు, పంట కోత ప్రయోగానికి సెలెక్ట్ చేయ బడినదిని రామకృష్ణ తెలిపారు. అనంతరం ఏవో అమర్నాథ్ రెడ్డి హెచ్ ఓ రామకృష్ణ లు మాట్లా డుతూ దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు వివరాలు వరి పంట 757, హెక్టార్లలో, జొన్న 55, మొక్కజొన్న 91, మినుము181, కంది 14, పసుపు 93, వేరుశనగ 118, ఉల్లి 984, పచ్చిమిరప 28, ఎండుమిరప 14 ,మునగ 8, కనకాంబరాలు 3, కాగడాలు3, మల్లె పూలు 79, సంపంగి 13, అరటి 28, బత్తాయి 24, బొప్పాయి 31, మామిడి 16, ఆకు తోటలు21,పత్తి8,హెక్టార్లలోపంటలు సాగుచేసినట్లు వారు తెలిపారు. కేసి కెనాల్ పరిధిలోని రైతులు ఖరీఫ్ సీజన్లో వర్షాలు తక్కువగా ఉండడంతో కేసీ కెనాల్ కు నీరు రాకపో వడంతో రబీ సీజన్లో పంటలు వేసుకోవడానికి సిద్ధమయ్యారు. అందుకు ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పంట సాగు విస్తీర్ణం తగ్గిందనివారు తెలిపారు. కార్యక్రమంలోసచివాలయఉద్యానసహాయకులు సుబ్బిరెడ్డి, గంగా ఈశ్వరి,యువతేజ,రాజేష్ పాల్గొన్నారు.

# సెయింట్ అల్ఫోన్స్ లిగోరి పాఠశాలలో విద్యార్థులకు దంతాలపై అవగాహన



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు సెయింట్ అల్ఫోన్స్ లిగోరి పాఠశాలలో విద్యార్థులకు దంతాలపై అవగాహన రిమ్స్ డెంటల్ ఇంటర్న్ స్టూడెంట్స్ స నిర్వహణ విద్యార్థులకు దంతాలకు సంబంధించిన పుచ్చులు, చిగురు సమస్యలు, దంతాల శుభ్రత మీద అవగాహన విద్యార్థులకు దంత పరీక్షలునిర్వహించడంజరిగింది.కార్యక్రమంలోరిమ్స్‌డెంటల్ డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ జ్యోత్స్న, డా సుధాకర్, డా విజయలక్ష్మి,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ మదీనాదస్తగిరి,లిగోరిపాఠశాలకరస్పాండెంట్ ఎమ్. ఎమ్. భాషా పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ నందు వెలుగు సంస్థలో ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ నేషనల్ ట్రస్ట్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించింది.ఈ సందర్భంగా వెలుగు సంస్థ దృష్టి లోపం ఉన్న చిన్నారులతో కలసి ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మరియు వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి హాజరయ్యారు.శరీరానికి దీపం కన్ను అని,దీపం లేకుంటే అంతా అంధకారమని కావున రెండు కన్నులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సిబ్బంది పిల్లల చేత కొన్ని దృష్టికి




సంబంధించిన చిన్న చిన్న వ్యాయామాలను వారి చేత చేయించారు.ప్రతి ఒక్కరిలో మనం మంచిని మరియు గొప్ప విశిష్టత లను చూడాలని తెలిపారు.వెలుగు సిబ్బంది శ్రీజ మాట్లాడుతూ ఇప్పుడున్న డిజిటల్ కాలంలో ప్రతి ఒక్కరు సెల్ ఫోన్లకి బానిస అయిపోయారని, దాని వాళ్ళ కళ్ళ సమస్యలు ఎన్నో వస్తున్నాయని,ముందు ముందు చూపును కోల్పోయే ప్రమాదం ఉందని కనుక కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. అనంతరంవెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి కంటి చూపు లోపంతో బాధపడుతున్న వెలుగు చిన్నారులలోని ప్రతిభను కొనియాడారు.వారు చేసే ప్రతి పని ఎంతో శ్రద్ధ,నాణ్యతతో చేస్తారని,ఇంకా ముందు ముందు వీరు ఉన్నతమైన విలువలతో సమాజంలో ముందుకుపోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు చిన్నారులు,వృద్ధులు సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు ,దేవి శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలకు ఆహ్వానం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులో అంగరంగ వైభవంగా అమ్మవారి శాలలో జరగనున్నదసరా ఉత్సవాలు ,దేవి శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలకు కు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించిన అర్యవైశ్య సభ అధ్యక్షులు సురిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు ,దొంతు వెంకట సుబ్బయ్య ,కోశాదికారి ఏలిసెట్టి వెంకట గురు ప్రసాద్ తదితరులు ఆహ్వానించడం జరిగింది.



# జగనన్న ఆరోగ్య సురక్ష పేదప్రజలకు వరం



ఆరోగ్య సురక్ష పై మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాస్

**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహకారంతో పూర్తిస్థాయిలో విజయవంతమైనట్లు సర్పంచ్ శ్రీనివాసులు కొనియాడారు. గురువారం తంబళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శ్రీనివాసులతోపాటు ఎంపీటీసీ సరోజమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ అనుపమ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం, వైద్య బృందం వైద్య సేవలు అందించగా రోగులకు తాగునీరు,భోజన వసతి సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీడీవో సురేంద్రనాథ్ ,కార్యదర్శి సోమశేఖర్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విధిగా జరుగుతుందని ప్రతి నిరుపేద తమ గ్రామ పరిధిలోని ఖరీదైన వైద్యం పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ త్యాగరాజు, ఏపీవో అంజనప్ప, వీఆర్వో రమణ,వైద్య సిబ్బంది అమరావతి, వేమారెడ్డి, అరుణ కుమారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## భూ రక్షణ పథకం ద్వారా పట్టా నా భూ సర్వే

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం ద్వారా పట్టణ ంలో భూ సర్వే ను ఏర్పాటు చేయడం జరిగింది అని సుబ్బారావు ఐఏఎస్ స్పెషల్ ఆఫీసర్ రీ సర్వే ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షతన జరిగిందన్నారు జమ్మలమడుగు మున్సిపాలిటీకి సంబంధించి మునిసిపల్ ఆఫీసు కార్యాలయంలో గురువారము ఉదయం 12.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 వరకు వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు – భూరక్ష రీ సర్వే పథకంలో భాగంగా రివ్యూ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో శ్రీ సుబ్బారావు,ఐఏఎస్ స్పెషల్ ఆఫీసర్ ఫర్ రీ సర్వే ఆంధ్ర ప్రదేశ్ వారి అధ్యక్షతన జరిగి యున్నది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు – భూరక్ష పథకం ద్వారా పట్టణ భూ సర్వే ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని. ఈ సర్వే ద్వారా ఎంతో కాలంగా ఉన్న భూ, ఆస్తి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూములు, ఆస్తులకు రక్షణ కల్పించ బడునని, భూముల సమగ్ర రీసర్వే జరిపిప్రతి ఆస్థికి ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత హక్కు పత్రం ఇవ్వటం జరుగుననిఈ పథకం ద్వారా అత్యాధునిక సాంకేతికతతో రీసర్వే జరిపి ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించి ఉచితంగా భూరక్ష హద్దు రాళ్ళు ఏర్పాటు చేయబడునని ఇకపై ఎఫ్ఎంబి ల స్థానే ప్రాపర్టీ పార్సెల్ మ్యాప్ లు ఉండునని,ఆర్ ఎస్ ఆర్ బదులు డ్రాఫ్ట్ లాండ్ రిజిస్టర్ ఉండునని తెలియ జేసి యున్నారు ఈ రీ సర్వే నీ వేగవంతంగా పూర్తి చేయవలసినదిగా తెలిపియున్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అనంతపురము కమిషనర్ వెంకట్రామిరెడ్డి మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అఫీస్, రీ సర్వే టీమ్ వడ్డేశ్వరం వారు, రీజినల్ డిప్యూటీడైరెక్టర్ఆఫ్టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, అనంతపురం ఏ.డి , మున్సిపల్ కమిషనర్, జమ్మలమడుగు టౌన్ ప్లానింగ్ అధికారి, మునిసిపల్ రెవెన్యూ అధికారి,ఆర్. ఐ,మునిసిపల్ సిబ్బంది, సచివాలయం అడ్మిన్,ప్లానింగ్ మరియు వి ఆర్ ఓ సెక్రటరీలు హాజరైనారు.

# చంద్రబాబుపై ఆధారాలు చూపని వైసిపి ప్రభుత్వం

**ప్రొద్దుటూరు మేజర్న్యూస్:**
చంద్రబాబు మీద తప్పుడు కేసులు, ఇంత వరకు ఆధారాలు చూప లేని వైసీపీ ప్రభుత్వం. చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి ఇప్పటికి దాదాపు 33 రోజులు అవుతున్నది ఏ ఒక్క ఆధారం చూపించలేని పరిస్థితుల్లో ఉన్నారు వైసీపీ అధికారి ప్రభుత్వం అని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శిం చారు.. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని. అతి తొందరలో బయటికి రావాలని ఓఎంఆర్ కాలనీలో ఉన్న సాయిబాబా గుడిలో పూజ కార్యక్రమాలు చేసి స్వామివారిని వేడుకోవడం. జరిగినది.. వైసీపీ ప్రభుత్వం వచ్చి. ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తయినది అధికారానికి రాకముందు ఎన్నో రకాలుగా వాగ్దానాలు చేశారు. మధ్య నిషేధం అన్నారు అది లేదు.. విద్యుత్ ఛార్జింగ్ తగ్గిస్తామన్నారు అది లేదు.. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అది లేదు. 45 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ అన్నారు అది లేదు.. కాంట్రాక్ట్ లెక్చరర్లు లను పర్మినెంట్ చేస్తామన్నారు అది లేదు.. ఇలా ప్రతి విషయంలో ప్రజలకు మోసం.. రాష్ట్రంలో ఉన్న ప్రతి వర్గానికి అన్యాయం చేయడం.. ప్రశ్నించే వారి మీద తప్పుడు కేసులు పెట్టి వేధించడం ఇలా రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తులను ఏదో రకంగా ఇబ్బందులు పెట్టడం చేస్తున్నారు.. రాబోవు 20 24 ఎలక్షన్లో ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. స్వామి వారి పూజలో పాల్గొన్నవారు.టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, దేవాంగ సాధికార కమిటీ కన్వీనర్ అంపా వతిన నాగ సుబ్బరాయుడు. టిడిపిబీసీ పార్లమెంట్ కార్యనిర్వ కార్యదర్శి సుబ్బరాజు.తెలుగు యువత అధికార ప్రతినిధి మారుతి యాదవ్,దేవాంగ కార్యదర్శి మల్లేష్,బీసీ నాయకుడు మహేష్ కుమార్,బంక రామ్మోహన్ రెడీ ఇంకా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బాబుతో నేను కార్యక్రమం

– బాబు సీఎం అయ్యేంతవరకు పోరాటం

– తెలుగు రైతు అధ్యక్షులు కారపు రెడ్డి సంజీవరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించినట్లు మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపు రెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మదినేపల్లె గ్రామంలో మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బాబు అక్రమ అరెస్ట్ ను ప్రజలకు వివరిస్తూ, మదిరేపల్లెలో ప్రతి ఇంటికి తిరుగుతూ బాబు తో నేనులికార్యక్రమాన్ని నిర్వహించిన క్లస్టర్ ఇంచార్జ్ తెలుగు రైతు అధ్యక్షులు సంజీవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కారపు రెడ్డి ఎల్లారెడ్డి ,ఉత్తన్న, బోగాది, శివప్రసాద్ రెడ్డి, టిడిపి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాబు తోనే నేను కరపత్రాలతో టిడిపి నాయకులు

# ఆర్థిక సహాయం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గం లోని, చిన్న మండెం మండలం, పడమటికోన గ్రామం, కుతులవాండ్లపల్లి నివాసి చంద్ర శేఖర కూతురు శ్రీ లక్ష్మీ ప్రసన్న (11) ఇటీవల క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి రాయచోటి మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20000 లు ఆర్థిక సహాయాన్ని గురువారం రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదలకు సహాయ, సహకారాలు అందించడంలో మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

వైస్ ఎంపీపీ అన్నా రెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**కలసపాడు మేజర్న్యూస్ :** కలసపాడు మండలం లోప్రజాసమస్యలపైఅధికారులు దృష్టి సారించాలని కలసపాడు ఉప మండల అధ్యక్షుడు అన్నా రెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బ్రాహ్మణ పల్లెలో మండల వాలంటీర్ల అధ్యక్షుడు, రాజుపాలెం పంచాయతీ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, తో కలసి గ్రామ సమస్యల పైన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకుసకాలంలోరావలసిన, ఎరువులు రావడం లేదని, అందులో ఒక యూరియా తప్ప ఫాస్పేట్ టు సల్ఫేట్ ఇతరిత్రా ఎరువులు ఎందుకు రావడం లేదని వారు తెలిపారు. దీని ద్వారా రైతులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతు న్నారని, పెట్టిన పైరు సకాలంలో చేతికి రాక, వచ్చిన పంటకు గిట్టుబాటుధరలేకరైతులునానా అవస్థలు పడుతు న్నారు.మండలకేంద్రాలలోరైతులు తమ పంటలను నిల్వ ఉంచుకునేందుకు గిడ్డంగులను ఏర్పాటు చేయాలనిఅన్నారు.టైల్స్మల్లికార్జున ,నిమ్మకాయల అమర్నాథరెడ్డి, ,శ్రీనివాస్ రెడ్డి, డీలర్ బాలిరెడ్డి, సాఫ్ట్వేర్ఇంజనీర్బాలయ్యతదితరులు పాల్గొన్నారు..

# నిరుపేదల కంటి సమస్యల పరిష్కారమే లయన్స్ క్లబ్ ధ్యేయం

– అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 18 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.గురువారం లయన్స్ కంటి ఆసుపత్రిలో క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న వారికి తుది పరీక్షలు నిర్వహించిన అనంతరం వారిని ఇంటికి పంపడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.దృష్టి దినోత్సవాన్ని బెంగళూరులో వాకథాన్ను నిర్వహిస్తున్నామన్నారు.ఇప్పటికే పద్దెనిమిది వేల మందికిపైగా క్యాటరాక్ట్ సర్జరీలను విజయ వంతంగా పూర్తిచేశామని లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె నుండి గర్వంగా ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు.జిల్లాలోని లయన్స్ క్లబ్ సభ్యులందరికి గర్వ కారణమని పేర్కొన్నారు.దృష్టి దినోత్సవం సందర్భంగా ఇద్దరు నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె అధ్యక్షులుగా తనసొంత ఖర్చులతో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించడం జరిగిందని తెలిపారు.తమలక్ష్యంఅంధత్వాన్నిరూపుమాపడమేననిచెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,అరుణ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కడప, చెన్నై హైవేపై పొంచివున్న ప్రమాదం, అధికారులారా తక్షణమే స్పందించి ఆదుకోండి



**రైల్వే కోడూరు మేజర్న్యూస్ :** స్థానిక నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండల పరిధిలోని చిన్న ఓరుంపాడు ముక్కావారిపల్లి మధ్యన గల ఆరు తూములు ప్రక్కన ఉన్న తూమును ఆనుకొని కడప చెన్నై హైవేపై రోడ్డు తూముకు ఆనుకొని సుమారు రెండు మీటర్ల లోతులో సొరంగం పడి వెడల్పుగా మట్టి అంతా కొట్టుకు పోయింది.అలా మట్టి అంతా కొట్టుకు పోతే బ్రిడ్జి కోల్పోయే అవకాశం ఉంది. అయితే తెల్ల గా లైన్లో దాటి సొరంగం పడడంతో ఆ రంధ్రంపై పిచ్చి మొక్కలు ఉండడంతో ఎవరికి కన్పించకుండా ఉన్నాది.అక్కడ రెండు మూడు వాహనాలు పోవడంతో ఆ సొరంగం బయట పడింది.ఇక అక్కడ నుంచి పోతే వాహనాలు గాని బస్సులు గాని దిగబడి పోయె ఆస్కారం ఉంది.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, నాయకులు ,స్థానిక పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని రాబోయే ప్రమాదాలను నివారించమని అక్కడ స్థానికులు కోటి వందనాలతో కోరుకుంటున్నారు.

## పోరుమామిళ్లలోని అమ్మవారిశాలలో దసరా పుస్తక ఆవిష్కరణ

– అధ్యక్షులు గాజుల పల్లె శ్రీనివాసులు

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని అమ్మవారి శాలలో గురువారం దసరా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగి ంది ఈ కార్య క్రమంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానము అధ్యక్షులు గాజులపల్లి శ్రీనివాసులు పెద్ద శెట్టి గుడు గుంట్ల సుబ్బారావు ధర్మకర్త కట్టమూరి రాకేష్ మరియు సెక్రటరీ పెసల సుబ్బారావు క్యాషియర్ యాదాల రాము వైస్ ప్రెసిడెంట్ ముచర్ల సుబ్రమణ్యం మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈనెల 15.10.2023 తేది రాజ రాజేశ్వరి దేవి అల్లంకారం తో మొదలుఅగును25.10.2023 వ తేది వసంతోత్స్వ వం తో రాత్రి డోలహారం తో దసరా పండుగ పూర్తి అగునని అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు



# రబీ సన్నద్ధతలో భాగంగా జిల్లాలో 11 వేల క్వింటాళ్ల రాయితీ విత్తనాలు పంపిణీ



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్** : 2023-24 రబీ సీజన్ సన్నద్ధతలో భాగంగా జిల్లాలో 11 వేల క్వింటాళ్ల ఉలవ రాయితీ విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిడా.కెఎస్.జవహర్ రెడ్డికి వివరించారు.గురువారం మధ్యాహ్నం వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, రెవెన్యూ, రీసర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, ఎంపీఎఫ్సి గోడౌన్ లకు భూ కేటాయింపు, ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీలో వేజ్ జనరేషన్, జల్ జీవన్ మిషన్, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో దిశా నిర్దేశం చేశారు.రాయచోటి కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారా యణ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాయితీ విత్తనాలు మరియు ఎరువులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని... అయితే వర్షాభావం కారణంగా రైతులందరూ సాగు పూర్తిగా చేయడం లేదన్నారు. 2023-24కు సంబంధించి రబీ ప్రణాళికను వ్యవసాయ శాఖ సిద్ధం చేసిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే వందశాతం ఈక్రాప్ బుకింగ్, రైతుల ఈ కేవైసీ పూర్తి చేశామన్నారు. ఈనెల 15 నుంచి 19 వరకు గ్రామసభలు నిర్వహిస్తామని, రైతుల నుంచి అందిన ఫిర్యాదులను అక్టోబర్ 23 లోపల పరిష్కరించిఈనెల25న ఆర్బీకేలలో జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని వివరించారు. రీ సర్వేలో భాగంగా గ్రామాల సరిహద్దులు ఫైనలైజ్ అయిన చోట హద్దురాళ్ళను నాటేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అసైన్మెంట్ మాడ్యుల్స్, సర్వీస్ ఇనాం మాడ్యుల్స్ ను నిబంధనల మేరకు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు రూరల్. టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఉపాధి హామీ పనులగుర్తింపుపై శిక్షణా కార్యక్రమం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో 2023 24 సంబంధించి పనుల గుర్తింపుపైప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది పంచాయితీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలుఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ ప్రతాప్ ప్రత్యేకంగా హాజరై ఉపాది హామీ పథకం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారుఈరోజు పేదవారు కడుపునిండా అన్నం తింటున్నాడు అంటే ఈ పథకం ఒక ముఖ్య కారణంగా మనం చెప్పుకోవచ్చు గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణకు ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించడం కొంతవరకు ఆర్థికంగా కుటుంబానికి చేదోడు వాదోడుగాఈ పథకం కొనసాగుతోంది ఏది ఏమైనా పటికి ప్రజల అవసరాల కోసం ప్రజా ఉపయోగమైన పనులు చేపడతామని మండల పరిషత్ కార్యాలయ ఏవో మోహన్‌తెలియజేశారుప్రజాస్వామ్యంలో పంచాయతీలలోసర్పంచ్‌పాత్ర అందరికీ తెలిసిన విషయం ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు హాజరు కాకపోవడం పనుల గుర్తింపు పై వారికి అవగాహనఅవసరంలేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు శిక్షణా కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా హాజరై ఉంటే శిక్షణకు సరైన ప్రాముఖ్యం ఉండేది జరిగిన శిక్షణ కార్యక్రమంలో హార్టికల్చర్ లో మామిడి నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్ లాంటి పంటలు ఉపాధి పథకం లో సబ్సిడీ లభిస్తుందని ఉపయోగించుకోవాలని తెలియ జేశారు ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన శిక్షణ రెండు గంటలకు ముగించడం జరిగిందిఈ కార్యక్ర మంలో పంచాయితీ రాజ్ ఏఈ ఆంజనేయ ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరి దర్ ఏపీఓ చంద్రకళ ఈ సీ ఓబులేష్ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి : సీపీఐ డిమాండ్



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని బి.కొత్తకోట నగర పంచాయితీలో సీపీఐ నాయకులు డిమాండ్‌చేశారు. గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా,పెంచినవిద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలనే డిమాండ్ మీద, వామపక్ష పార్టీల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య ప్రచార కార్యక్రమంలో భాగంగా సీపీఐ బి. కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి బస్టాండులో ప్రచార కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులుటి. కృష్ణప్ప, తంబళ్లపల్లి నియోజ కవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం ప్రజలపై మోపారని, స్లాబులు కూడా మార్చేశారని,ప్రజల కళ్ళు కప్పి గత 15 ఏళ్ల నుండి వాడుకున్న కరెంటుకు అప్పుడే బిల్లులు కట్టినప్పటికీ మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6 వేల కోట్ల భారం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 25 వేల కోట్ల విద్యుత్ చార్జీలు ప్రజలపై మోపా రని,మోదీ ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు పెంచడానికి ఆదేశాలు జారీ చేశా రని,కరెంటు చార్జీలే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు,విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని వాపోయారు. 200 యూనిట్లు లోపు విద్యుత్ వాడే వారందరికీ ఉచిత విద్యుత్ ఇస్తానని మాట ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారనివిమర్శించారు.సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, జి.రఘునాథ్ లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగాబాదుడే బాదుడనే రాగాలు తీశారని, ఇప్పుడు జగన్ మార్కు బాదుడు బాదుతున్నాడని అన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ మండల నాయ కులు ఎం. అష్రఫ్‌అల్లి,ఎస్.తంబయ్యశెట్టి, పి.నారాయణ స్వామి, గం గులప్ప,దుమ్ము.బాబు, పి.మంజునాథ్, ఎం. చంద్రశేఖర్, కిట్టన్న, సోము,గంగాద్రి, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వి. కొత్తపల్లి గ్రామం నందు గురువారం సాయంకాలం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వేముల బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ అధ్యక్షతన సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా వేముల ఎస్ ఐ జే. ధనుంజయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ ధనుంజయుడు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు ఖాతాదారులు వినియోగ దారులు జాగ్రత్తగా ఉండాలని ,కొత్త మొబైల్ నెంబర్ల నుండి వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని, అపరిచితులకు మీ యొక్క బ్యాంకు ఓటీపీ, పిన్ నెంబర్లను చెప్పవద్దని సూచించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది ఎవరు కూడా మీకు ఫోన్ చేసి ఓటిపి, పిన్ నెంబర్లు మొదలగునవి అడగరని అట్ల ఎవరైనా బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని అడిగితే బ్యాంకు కు వచ్చి కలుస్తామని చెప్పాలని సూచించారు. "ఘర్ ఘర్ కేసిసి అభినయ " కార్యక్రమంలో భాగంగా కొత్త క్రాప్ లోన్ లు ఇస్తున్నామని ఎవరైనా పొలం ఉండి క్రాప్ లోన్ తీసుకొని వారు ఉంటే వారి అకౌంట్ బుక్కు, పొలం పాస్ బుక్కు లతో బ్యాంకు నందు సంప్రదించాలని కోరారు.బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ తేజ,మనోహర్,శివరామ కృష్ణయ్యా ,గ్రామ రైతులు, స్వయం సహాయక సంఘాలసభ్యులు,వివోఏలు భవాని, హేమలత, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# సతీష్ రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీ

**వేంపల్లె మేజర్ న్యూస్:** శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్మాంగే) ఆధ్వర్యంలో సతీష్ యువసేనికులు స్థానిక పాత బజార్ నుంచి గాంధీరోడ్డు, పులివెందుల రోడ్డు మీదుగా ఎస్సార్ కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. సతీష్ యువసేన ప్లే కార్డు ప్రదర్శిస్తూ.. సతీష్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని వెల్లువెత్తారు. ఇటీవల సతీష్ రెడ్డి పై టిడిపి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిరసిస్తూ పెద్ద ఎత్తున అభిమానులు, అనుచరులు, సన్నిహితులు సతీష్ రెడ్డికి మద్దతు తెలిపారు.



# మనిషికి పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు

## ఇద్దరు ముద్దుగుమ్మల కాండినేషన్లో మా ఊరి సినిమా సక్సెస్



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** మనిషికి పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు అనే మాటకు నిదర్శనంహీరో మహేష్ గురువారం పట్టణంలోని సుజాత థియేటర్లో మా ఊరి సినిమా రిలీజ్ సందర్భంగా సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ రెడ్డి (బుల్రెడ్డి) హీరో మహేష్, హరి, ప్రేక్షకుల ఆధ్వర్యంలో విజయోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ మన పులివెందులకు చెందిన మహేష్, హరి వారి టీం సభ్య లుచంద్ర. పటాన్ రాఘవేంద్ర, శివారెడ్డిలు ప్రజలను నవ్వించడంలో భాగంగా టిక్ టాక్ చేస్తూ ఒక మెట్టు ఎక్కి యూట్యూబ్ స్టార్స్ గా పేరొంది. ఇప్పుడు సినిమా రంగంలో అడు గుపెట్టడం చాలా అభినందనీయమన్నారు. మా ఊరి సినిమాను మన ఊరు చుట్టుపక్కల ప్రాంతాలలో చిత్రీకరించి ఈరోజు రిలీజ్ అయిన సినిమాకి ఇంత సక్సెస్ రావడం వెనకాల ఎంతో కృషి పట్టుదల ఉందనిఆయనఅన్నారు. ఈ సినిమా సక్సెస్ కావడం తో పులివెందులకు పేరు ప్రఖ్యాతలు నిలబెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం హీరో మహేష్, హరి లు మాట్లాడుతూ సినిమాను ముందుకు తీసుకువెళ్లేందుకు సహక రించిన ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి, డైరెక్టర్. శివరాం తేజ్, కెమెరా మెన్ ధర్మ. చిత్ర యూనిట్ సభ్యులకు ఆయనప్రత్యేకంగా అభినందించా రు. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించి ఇంత సక్సెస్ చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాలో ఇద్దరు ముద్దుగుమ్మలు హీరోయిన్గా ప్రియ పాల్, నేహా రెడ్డి,నటించారు అన్నారు. ఈసినిమాకు సంబంధించిఐటెంసాంగ్‌బాంబే గర్ల్ తో చిత్రీకరిం చారు అన్నారు. ఈ పాట కుర్ర కారును ఊపొందిం చేటట్లు ఉంది అని ఆయన అన్నారు. కామెడీతో నవ్వకుండా క్లైమాక్స్ లో సెంటిమెంటు చూసి ఏడవ కుండా వెళ్లేవారు లేరన్నారు. అనంతరం యూనిట్ సభ్యులు అభిమానులతో బ్యాండ్ వాయిద్యాల మధ్య ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి, హీరో మహేష్ హరి లుచెప్పులువేశారు. అభిమానులు లక్షలకు పాలాభిషే కాన్ని నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేకునువారుకట్‌చేసి అభిమానులకు పంపిణీ చేశారు.



# చర్చి ప్రార్థన మందిరానికి భూమి పూజ



**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎంవిపల్లి గ్రామపంచాయతీ గుండ్రేవారిపల్లి ఇక్తూస్ ప్రార్థన మందిరానికి గురువారం భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఉన్న ప్రార్థన మందిరం ఆవరణంలో అన్నమయ్య జిల్లా పాస్టర్లు సిహెచ్ రాజు, అభిషేక్, బాబు, నిరంజన్ దివ్య ప్రసాద్, రాజులు కలిపి ఏసుక్రీస్తు పై ప్రత్యేక ప్రార్థనలు జరిపి అనంతరం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు మండల యూత్ నాయకుడు గజ్జల శ్రీను రెడ్డి ఎంవి పల్లి సర్పంచ్ రత్నాకర్ రెడ్డి ఎంపీటీసీ ఈశ్వర గడ్డం రెడ్డప్పరెడ్డి వేణుగోపాల్ రెడ్డి నాగ వెంకటేశ్వర్లు రమేష్ పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధి లతో స్వర్ణయుగంగా జగన్ పాలన...



**రామాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని హసనాపురం గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వంలో భాగంగా ఇల్లు ఇల్లు తిరిగి పథకాల అమలును వివరించిన ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంలతో రాష్ట్రంలో స్వర్ణయుగంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎంఎల్‌ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని హసనాపురం గ్రామం హసనా పురం,జింకలగుట్ట హరిజనవాడ, గొల్లపల్లె, గొల్లపల్లె హరిజన వాడ,కట్టక్రింద హరిజనవాడ, రెడ్డివారిపల్లె, పప్పిరెడ్డిగారిపల్లె, హరిజనవాడ, కొండావాండ్లపల్లె లలో శ్రీకాంత్ రెడ్డి ఇల్లు ఇల్లు తిరిగి పథకాల అమ లును వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమ య్యారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను వివరిస్తూ, అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి పథకాలు అందేలా అధికా రులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నా రన్నారు.వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ పాలనకు ప్రజలు వంద శాతం మార్కులు వేస్తున్నార న్నారు.ముస్లిం లకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైఎస్ఆర్ దే...రెడ్డి వారిపల్లె, పప్పిరెడ్డిగారిపల్లె లలో ఎంఎల్‌ఏని అక్కున చేర్చుకున్న ముస్లిం కుటుంభాలు... రెడ్డివారిపల్లె, పప్పిరెడ్డిగారిపల్లెలలో ముస్లిం కుటుంభాలు ఎంఎల్‌ఏని అక్కున చేర్చుకుని ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు పలికారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ముస్లిం లకు 4 శాతం రిజర్వేషన్లు, జగన్ పాలనలో ఉర్దూ ను రెండవ అధికార బాషగా గుర్తింపు చేశారన్నారు. మౌజం, ఇమామ్ లకు గౌరవ వేతనాలను అందిస్తున్నాం న్నారు.మైనారిటీసబ్ ప్లాన్ తదితర ఎన్నో పథకా లునుసీఎంజగన్ అందిస్తున్నారంటూ ముస్లిం కుటు ంబాలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు.

**దళిత వాడల్లో ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు...** గ్రామంలోని జింకలగుట్ట హరిజనవాడ,గొల్లపల్లె హరిజన వాడ,కట్టక్రింద హరిజనవాడ, పప్పిరెడ్డిగారిపల్లె హరిజన వాడలలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డికి ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. దళిత మహిళలు, ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దళితుల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితుల పక్షపాతిగా పేరొందారని హరిజన వాడల వాసులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకుంటారని మాట్లాడి తమను అవమానించారని, ఇటీవల నారా లోకేష్ దళితులు ఏమి పీకుతారని మాట్లాడారని వారు గుర్తుచేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా హరిజనవాడల వాసులు శ్రీకాంత్ రెడ్డి ఎదుటస్పష్టం చేశారు. నవరత్నాల పథకాలతో గడప గడపనా సంతృప్తి..ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వంలో చూడలేదన్నా. హసనాపురం సచివాలయ పరిధిలోని అనెను పల్లెల్లో అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూత, తదితర పథకాలు సుమారుగా అన్ని ఇళ్లకు అందాయి.సుమారుగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు లబ్ది అందడం పై ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, సీఎం జగన్,ఎంపి మిథున్, ఎంఎల్‌ఏ శ్రీకాంత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వంలో చూడలేదని శ్రీకాంత్ రెడ్డికి గ్రామ ప్రజలు తెలిపారు.

**పండుగలా గడప గడప కు మన ప్రభుత్వం :** హసనాపురం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పండుగలా జరిగింది. విశేష స్పందన లభించింది.గడప గడప లో శ్రీకాంత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతాలు లభించగా, ప్రజలు నీరాజనాలు పట్టారు. ఏ ఇంటికి వెల్లినా మీకు ఏయే పథకాలు లబ్దిపొందారని అడుగుతుంటే గ్రామంలో సుమారుగా అన్ని ఇళ్ళకు ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్దిపొందామని సంతోషంగా లబ్దిదారులు శ్రీకాంత్ రెడ్డికి సంతోషంగా చెప్పారు.జగన్ ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ రావాలని ప్రజలు ఆశీర్వదించారు.



# నేడు రైతుభరోసా కేంద్రం ప్రారంభం

**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచా యతీ సూర్యనారాయణపురం సచివాలయం నందు శుక్రవారం నూత నంగా నిర్వహించినరైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రారం భం చేస్తున్నట్లు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి. శ్రీమన్నారాయణస్కూల్‌యజమాని రేఖం నారాయణ సర్పంచ్ రఘు రామ్ మాజీసర్పంచ్ ఆర్ల సుబ్బయ్య తదితరులు తెలిపారు రైతుబరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు

# మోయడానికి మేం ఉన్నాం

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని, నాగుల కట్ట వీధిలో,రంగ రవికు మార్ వయస్సు 41 సంవత్సరాల గల అనాధ వ్యక్తీ గురువారం చనిపోగా అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముం దుకు రాకపోవడంతో స్థానికులు,మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావుని సంప్రది ంచగా వారు వెంటనే స్పందించి ఈరోజు అనగా మధ్యాహ్నం 1.00 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదా యం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ...ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్( చైర్మన్ ) మోరే లక్ష్మణ్ రావు, భార్గవ్ సాయి( ట్రెజరర్ ).సుమన్ బాబు, సాయి, సుబ్బయ్య, శ్రీరామ్, ఐ.ఓబులేసు, ఓ.ఓబులేసు కు ధన్యవాదాలు తెలిపారు.మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే 9000879801 8297253484ఈ నెంబర్లను సంప్రది ంచ వలసిందిగా కోరుచున్నాము.

# రెడ్డివారిపల్లిలో భూగర్భ డ్రైనేజీ పనులు 67.5 లక్షలతో నిర్మాణం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** కోడూరు మండలం రెడ్డివారిపల్లె గ్రామంలో భూగర్భ డ్రైనేజీ పనులను శరవేగంగా జరుగుతున్నాయి.అక్కడ చాలా కాలంగామురుగు నీటి వ్యవస్థ సక్రమంగా లేక స్థానికులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ వచ్చారు.శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామంఅవడంతో ఆయన స్వంత ఊరు అబివృద్ధిపై దృష్టి సాదించారు. జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి 67.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ మంజూరైం దిని ,పంచాయతీ రాజ్ శాఖడీఈ బాలనరసింహులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.



## ప్రభుత్వ పురుషుల కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో

# మేరీమట్టి మేరీ దేశ్‌లో భాగంగా అమృత్ కలశ యాత్ర




**కడప మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి నా మట్టి నా దేశంలో భాగంగా ప్రభుత్వ పురుషుల కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమృత్ కలశ యాత్రను నిర్వహించారు అలాగే వాలంటీర్ల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధానాచార్యులు డాక్టర్ జి రవీంద్ర నాథ్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో మాతృభూమి పట్ల విద్యార్థుల యొక్క బాధ్యతను పెంపొందిం చడమే కాకుండా మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పర్యావరణ పట్ల అవగాహన కల్పిం చడానికి వీలవుతుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడామాతృ భూమి యొక్క ఆవశ్యకతను తెలుసుకొని తమ వంతు కర్తవ్యంగా మాతృదేశం యొక్క రుణాన్ని తీర్చుకునే క్రమంలో దేశం నాకు ఏం చేసిందనే విధంగా కాకుండా దేశానికి నేను ఏం చేశాను అని ఆలోచిం చాలని తెలియజేశారు. శివరామకృష్ణ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విరివిగా పాల్గొనాలని తెలియజేశారు. ఏ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఆవశ్యకతను తెలుసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ డాక్టర్ పి రవి శేఖర్ మహేష్ రాజేశ్వరి ఆదినారాయణ సుధాకర్ రెడ్డి భూషణ్ రెడ్డి గిడ్డయ్య బయపు రెడ్డి గిడ్డయ్య విజయ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.